
# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్



గురువారం । 19 । అక్టోబర్ । 2023 । పేజీలు :9


## నగరంలో తుమ్మల పర్యటన



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం బ్యూరో):** మాజీ మంత్రి వర్యులు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. నగరంలో ప్రముఖలను కలిసి వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు తెలియజేయాల్సినదిగా కోరారు. తొలుత ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆ తరువాత ధంసలాపురంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మందడపు బ్రహ్మారెడ్డి, శ్రీనివాస నగర్లో ధనాల పేరయ్య నివాసాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా నగరంలోని ముఖ్యులైన, ప్రముఖ అడ్వకేట్ కొల్లి సత్య నారాయణ, ప్రముఖ పిల్లల డాక్టర్ మోపర్తి సురేష్ బాబు, మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ అశోక్, మాజీ కార్పరేటర్లు కోటయ్య రాజు, నీలం అంజయ్య, ప్రముఖ వ్యాపారులు వెగ్గలం శ్రీనివాస్, కాళ్ల పాపారావు, సింగాల బిక్షం, నరేంద్ర, నల్లమల ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు చావా నారాయణరావు, కొప్పెర ఉపేందర్ మాజీ కౌన్సిలర్లు వడ్డేబోయిన నర్సింహారావు, పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం నాయకులు శెట్టి రంగారావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరం ఒక్కటే..!

- పాలేరైనా, ఖమ్మమైనా మాకు రెండు కళ్లు
- శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉంటాం
- కాంగ్రెస్ విజయమే మా ఉమ్మడి లక్ష్యం
- మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఏ కష్టమొచ్చినా మేమున్నాం: మాజీ ఎంపీ పొంగులేటి
- ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ నాయకుల సమావేశం



**ఖమ్మం, అక్టోబర్ 18(ఖమ్మం బ్యూరో):** 'నాకు ఖమ్మం అయినా... పొంగులేటికి పాలేరు అయినా.. మా ఇద్దరికీ ఒక్కటే. అక్కడ ఆయన, ఇక్కడ నేను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఇద్దరం ఒక్కటిగా ముందుకెళతాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి' అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో తుమ్మల మాట్లాడారు. పాలేరుకు పెద్ద పాలేరుగా ఉంటానన్న మాట నిలుపుకున్నానని, ఇప్పుడు పొంగులేటి కూడా అదేరకంగా అండగా...

2లో...

## విస్తరిస్తున్న ఖమ్మం నగరం

... అభివృద్ధితో పెరిగిన భూముల విలువ ...తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.300 కోట్లు వెచ్చింపు ...మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** ఖమ్మం వేగంగా విస్తరిస్తున్న నగరం.. అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇక్కడ ఉండటానికి ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఇక్కడ 10వేల లోపు ఉండే గజం నేడు రూ.30 వేలకు పైగా పలకడం ప్రజల ఆస్తుల విలువలు పెరిగినట్లు అయిందని, ఇది కేవలం ఇన్ఫ్రాస్ట్రక్చర్ పై ఖర్చు చేయడం ద్వారానే సాధ్యమైందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం 12వ డివిజన్ నందు ధూళిపాళ్ళ నాగేశ్వర రావు(డిఎన్ఆర్) అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. గతంలో ఇంటింటికీ 25 వేల నల్లా కనెక్షన్స్ ఉంటే అవి నేడు 75 వేలకు పెంచామన్నారు. కేవలం 7 ఓవర్ హెడ్ ట్యాంక్ లు ఉండగా నేడు వాటిని 27 కు పెంచడం జరిగిందని, కేవలం త్రాగునీటి కోసమే రూ.300 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మురుగు నీటి నిల్వ కేంద్రంగా ఉన్న లకారం నేడు ప్రజలకు ఆహ్లాదంతో పాటు పార్కులు, జిమ్ లు ఎర్పాటు చేసి ఆరోగ్యంను అందించే విధంగా చేశామని అన్నారు. ఖమ్మంలో విద్యా, వైద్య రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినం అని అన్నారు .ఒకప్పుడు ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తప్ప ఏమీ లేని పరిస్థితుల్లో నుండి సామాన్య విద్యార్థులకు సైతం ప్రభుత్వ వైద్య కళాశాలను ఇక్కడ తీసుకురాగలిగినం అన్నారు...

2లో...

## పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- అభివృద్ధి పనుల తీరుపై ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనంప్రతినిధి) :** బుధవారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లపై తగు ఆదేశాలు జారీ చేశారు. 244, 245, 246 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ పోలింగ్ స్టేషన్లను సందర్శించి, కనీస సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువులో రొయ్య పిల్లలను వదిలారు. సుజాతనగర్లోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్ (టిఎస్ పిఎస్ సి) –అసిస్టెంట్..

2లో...

## నగదు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా

కలెక్టర్ విపి గౌతమ్, సీపి విష్ణు ఎస్. వారియర్



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం బ్యూరో):** శాసనసభ సాధారణ ఎన్నికల వేళ, అక్రమంగా నగదు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, ఎసిపిలు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎస్.హెచ్.ఓ.లు, బ్యాంకర్లు, పెట్రోల్ బంక్ యజమానులతో ఎన్నికల నిమిత్తం అక్రమ నగదు, మద్యం, పెద్ద మొత్తంలో వస్తు రవాణా నియంత్రణపై పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల దృష్ట్యా జిల్లాలో నగదు, మద్యం రవాణాపై ఉన్న నిబంధనలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే నిఘా బృందాలు ఏర్పాటుచేసి, అంతర్రాష్ట్ర, అంతరజిల్లా, జిల్లా చెక్ పోస్టుల ద్వారా, నిఘా బృందాల ద్వారా విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో షెడ్యూల్ విడుదల నుండి ఇప్పటివరకు ఒక కోటి 57 లక్షల 38 వేల 820 రూపాయలు సీజ్ చేసినట్లు ఆయన అన్నారు. ఇందులో 88 లక్షల 48 వేల 640 రూపాయలకు సంబంధించి, 44 కేసుల్లో ఆధారాలు సమర్పించగా తిరిగి అప్పగించినట్లు, ఇంకనూ 26 కేసుల్లో 69 లక్షల 10 వేల 180 రూపాయలకు ఆధారాలు సమర్పించాల్సి ఉందన్నారు. ఎస్ఎస్టి బృందాలు గురువారం నుండి తమ విధులు చేపడతాయన్నారు. సి విజిల్ యాప్ పై యువతలో విస్తృత ప్రచారం చేయాలని, యువతతో సమావేశాలు నిర్వహించి, పెద్ద సంఖ్యలో సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కమీషనింగ్ కేంద్రాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ నెల 20 న రాండమైజేషన్ తర్వాత ఇవిఎం లను నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్ లకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నవంబర్ 18 నుండి 22 మధ్య కమీషనింగ్ ప్రక్రియ ఉంటుందని ఆయన అన్నారు. సమీక్ష లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, పెట్రోల్ బంక్ నుండి రోజువారి నగదు బ్యాంకుల్లో జమకు వెళ్లెప్పుడు, నగదు జమ రశీదుల పుస్తకం ఉండాలని, గతరోజు బ్యాంకుల్లో జమచేసినట్లు బ్యాంకు సీలును సరిచూడాలని, బ్యాంకులో జమచేసిన రశీదు సంబంధిత ఎస్.హెచ్.ఓ. కు చూపాలని ఆయన అన్నారు. బ్యాంకుల నుండి ఏటీఎం లకు..

2లో...

# ఈవియం లు భద్రపరిచేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల
- మౌలిక సదుపాయాలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- రిటర్నింగ్ అధికారులతో ' విసి '



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనంప్రతినిధి) :** ఈవియంలు బద్రపరచడానికి సిసి కెమేరాల పర్యవేక్షణతో అన్ని నియోజకవర్గాల్లో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు . స్ట్రాంగు రూములు ఏర్పాటు , పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన , కమ్యూనికేషన్ ప్రణాళిక , వాహనాలు ఏర్పాటు , వాహనాలు ఏర్పాటు , క్లెయిమ్స్ , అభ్యంతరాలు , ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణ తదితర అంశాలపై కలెక్టరేట్ మిని కాన్ఫరెన్సు హాలు నుండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు , ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులు , సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20 వ తేదీ ఈవియంలు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి , 21 వ తేదీన అన్ని నియోజకవర్గాలకు ఈవియంలు పంపనున్నట్లు చెప్పారు . స్ట్రాంగు రూముల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు , సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు . ప్రతి పోలింగ్ కేంద్రంలో సురక్షిత త్రాగునీరు , విద్యుత్ , మరుగుదొడ్లు , ర్యాంపులు , వీల్చైర్లు ఉండేలా చూడాలని చెప్పారు . ఆర్డీలు , సెక్టార్ అధికారులు , ఏఈఆర్డీలు పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేసి కొరత ఉన్న చోట సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు . సౌకర్యాలు ఏర్పాటుపై తప్పుడు నివేదికలు ఇవ్వొద్దని పరిశీలన చేసి వాస్తవ నివేదికలు అందచేయాలని చెప్పారు . తన పర్యటనల్లో సౌకర్యాలు లేమి కనిపిస్తున్నదని , అధికారులు తనిఖీలు చేయాలని చెప్పారు . ఎన్నికల ప్రక్రియకు అవసరైన వాహనాలు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు . అలాగే దివ్యాంగులు పోలింగ్ కేంద్రాలకు రావడానికి వీలుగా స్థానికంగా వాహనాలు ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు అందచేయాలని చెప్పారు . అత్యవసర పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా రూటు మ్యాపులు తయారు చేయాలని చెప్పారు . ప్రతి నియోజకవర్గంలో కమ్యూనికేషన్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు . ఈ నెలాఖరు వరకు నూతన ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు . తక్కువ పోలింగ్ జరిగిన ప్రాంతాలల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు . పరిశ్రమలు , విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు నియోజకవర్గంలో నోడల్ అధికారిని నియమించాలని చెప్పారు . అంతరాష్ట్ర చెకో పోస్టుల్లో సిసి కెమేరాలు , వీడియో బృంధాలను ఏర్పాటు చేయాలని చెప్పారు . 24 గంటలు పటిష్ట నిఘా కొనసాగాలని నగదు , మద్యం , విలువైన ఆభరణాలు , బహుమతులుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు . ప్లైయింగ్ స్క్వాడ్స్ , స్టాటిస్టికల్ సర్వెలెన్సు బృంధాలు నిరంతర తనిఖీ చేపట్టాలని చెప్పారు . మండలస్థాయిలో యంపిడిఓ ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు . ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు , సహాయ రిటర్నింగ్ అధికారులు , యంసిసి నోడల్ అధికారి విద్యాలత , కమ్యూనికేషన్ ప్రణాళిక నోడల్ అధికారి జినుగు మరియన్న తదితరులు పాల్గొన్నారు .

## యాదవ కురుమల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించాలి

### పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మేకల మల్లి బాబు యాదవ్ వినతి



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని యాదవ కురుమల సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టాలని జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కో కమిటీ కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి ఈ సమాజంలో నమ్మకానికి మారు పేరైన మాట ఇస్తే మాట తప్పని కురుమ యాదవుల సమస్యల పరిష్కారానికి తప్పగా ప్రయత్నిస్తానని , పార్టీ అధిష్టానంతో మాట్లాడి మేనిఫెస్టోలో ప్రకటింప చేస్తానని పొంగులేటి హామీ ఇచ్చారని మల్లి బాబు యాదవ్ తెలిపారు . 1993లో యాదవులను కురుమలను గొర్రెల సొసైటీలుగా ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, 2006లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డినేతృత్వంలో ఫెడరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని అన్నారు. 2017 జూన్ 20న యాదవ కురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టిందని , 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఈ స్కీమ్ వర్తిస్తుందని మొదట చెప్పడం జరిగిందని , ఈ రాష్ట్రంలో దాదాపు 80లక్షల మంది ఉన్న యాదవ జనాభా కు కేవలం 709,000 మందిని అర్హులుగా ప్రకటించారని , డ్రా ద్వారా ఏ లిస్టు , బి లిస్టులుగా విభజించి , ఇంకా బి లిస్టులోని 3,54,791 మందికి గొర్రెల పంపిణీ చేయాల్సి ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇంకా 16,353 మందికి పంపిణీ చేయాల్సింది ఉండగా ఇప్పటివరకు దాదాపు 15 నెలలు కాలంలో 11,000 మంది 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీసి ఉన్నా కేవలం 780 మందికి మాత్రమే గొర్రెలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టి , కట్టిన లబ్ధిదారులకు వాటాదనం తిరిగి డబ్బులు వాపసు ఇవ్వాలని , వాటాదనం లేకుండా దళిత బంధు బీసీ బందు మాదిరిగా గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి ఆస్కారం లేకుండా నగదు బదిలీ ద్వారా అమలు చేయాలని , నగర పట్టణ ప్రాంత యాదవ కురుమలకు ఈ పథకం వర్తింపజేయాలని పై విషయాలను మేనిఫెస్టోలో ప్రకటించా లని కోరారు . ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ నాగ సీతారాములు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ రోశయ్య , జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి గూదే భద్రయ్య , జోనబోయిన పాపయ్య , గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య , బట్ట కోటయ్య లోడిగ వెంకటనారాయణ , చింతల ఎల్లిబాబు , మంద నాగేశ్వరరావు , ముతే , బోయిన రామ్మూర్తి , చెన్ను వెంకటయ్య , పొదిల నరేష్ , కాసు మల్లేష్ , తుప్పతి రవికుమార్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు

# విస్తరిస్తున్న ఖమ్మం నగరం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల సమయంలో ఎవరైనా వస్తారు.. కానీ మనకు ఎం చెయ్యాలి, ఎం చేస్తే ప్రజలకు ఉపయోగపడతాయి అనే కమిట్మెంట్ ఉన్న నాయకుడు అవసరం అన్నారు. విడువడిన తెలంగాణలో ఖమ్మం జిల్లాలో కూడా శాంతి భద్రతలు పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతో ఖమ్మం జిల్లాను పోలీస్ కమిషన్నరేట్ చేయాలని ముఖ్యమంత్రి కేసీఅర్ దగ్గర పట్టుబట్టి కమిషన్నరేట్ ను చేసుకున్నామని గుర్తు చేశారు. అనేక సదుపాయాల కల్పన అనంతరం నేడు ఖమ్మం గ్రోత్ సెంటర్ గా నిలిచిందని, హైద్రాబాద్ తరువాత ఖమ్మం ఆ స్థాయిలో అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు. ఇక్కడ ఐటీ హబ్ ద్వారా జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కేసీఅర్ చేసిన మంచి పనులు మనం తలచుకుని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఒకప్పుడు కరెంట్ ఉండేదా.. ఎప్పుడోస్తుందా అని కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురుచూసే వారు.. కానీ నేడు రెప్పపాటున కూడా కరెంట్ పోటం లేదు అంటే ఇది మనం సాధించిన ప్రగతి అని అన్నారు. రాష్ట్రంలో 2500 ఎంబిబిఎస్ సీట్లు ఉంటే నేడు రాష్ట్రంలో 10వేల సీట్లు అందుబాటులో ఉన్నాయని, తద్వారా పేద, సామాన్యుల విద్యార్థులు కూడా వైద్య విద్యలో ఉన్నత స్థానాలకు వెళ్ళడానికి అవకాశం కల్పించారని అన్నారు.ఖమ్మం అనేక నగరాలకు ధీటుగా నిలిచి, ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిపానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో విజ్ఞులైన మీరంతా మళ్లీ బిఆర్ఎస్ వైపే నిలిచి ఇక్కడ నన్ను, అక్కడ కేసీఅర్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వర రావు, కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వర రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, పోటు సుబ్బారావు, వజినేపల్లి శ్రీనివాస్, జట్ల కృష్ణయ్యా, తాతా ప్రసాద్, వల్లభనేని రామారావు, విన్ఫీల్డ్ శ్రీకాంత్, సరిపుడి గోపి, తదితరులు ఉన్నారు.

# ఇద్దరం ఒక్కటే..!

(మొదటిపేజీ తరువాయి)

నిలుస్తారని భరోసా ఇచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా ఇన్నేళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నామని, భవిష్యత్తులోనూ ఇదే పద్ధతిని పాటిస్తామని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనేకమంది రెచ్చగొడతారని, ఎలాంటి పట్టింపులకు పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అధికారం లేకున్నా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనేక కేసులతో భయభ్రాంతులకు గురిచేసినా ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని అభయమిచ్చారు. కాంగ్రెస్ లో అంతా సమిష్టిగా పనిచేసి నిరంకుశ ప్రభుత్వానికి చెంపపెట్టులాగా విజయం అందించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మాయమాటలతో ఇన్నేళ్లు పాలన సాగించారని విమర్శించారు. అధికార మదం నెత్తికెక్కి అహంకారంతో వ్యవహరిస్తున్న కేసీఆర్ ను ఇంటికే పరిమితం చేయాలని కోరారు. జై కాంగ్రెస్.. జైజై కాంగ్రెస్ అంటూ తుమ్మల, పొంగులేటి నినాదాలు చేసి శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగదు, మద్యం తరలించకుండా పటిష్టమైన నిఘా

(మొదటిపేజీ తరువాయి)

నగదు రవాణా అయ్యే వాహనాల వివరాలు సమర్పించాలని, వాహనాల్లో నగదుకు సంబంధించి పూర్తి ఆధారాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న 7 బస్ స్టాండ్ లు, 14 రైల్వే స్టేషన్లలో 24 గంటల నిఘా పెట్టి తనిఖీలు చేపట్టాలని అన్నారు. సి విజిల్ యాప్ ను గ్రామ పోలీస్ అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్లలోని పోలీస్ అధికారులు డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన తెలిపారు. నిఘా పకడ్బందీగా చేపట్టి, నగదు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించాలని సిపి అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, డిసిఓ విజయకుమారి, ఆర్డీవోలు, ఎసిపిలు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహశీల్దార్లు, బ్యాంకర్లు, పెట్రోల్ బంక్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

ఇంజనీర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసారు. సుజాతనగర్లో ఆర్ఓబి పనులను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని ఆర్అండ్బి శాఖలకు సూచించారు.– అభివృద్ధి పనుల తీరుపై ఆగ్రహం పోలింగ్ స్టేషన్లు 181,182, 184, 185, 186, 187– రామవరం, విద్యుత్ సరఫరా లేదని, విద్యుత్తు సౌకర్యం లేదని, అలాగే మన ఊరు – మన బడి బుక్లెట్ ప్రకారం చాలా లోపాలు మరియు వ్యత్యాసాలున్నామని వారంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు అసంపూర్తిగా ఉంటే బిల్లులు నిలిపివేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం పట్టణంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించారు. పనులు నత్తనడకన జరుగుతున్నాయని, కూలీలు కూడా పని ప్రదేశంలో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం పట్ల ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆర్థిక సహాయం కోసం క్యాన్సర్ రోగి ఎదురు చూపులు

## ...దాతలు కరుణించాలని కుటుంబీకుల వేడ్కోలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 18 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలోగల గాంధీనగర్ కాలనీ లో సిహెచ్ వెంకమ్మ గి/_ వెంకటేశ్వర్లు అను నలుగురు కూతుర్లు వెంకమ్మ ఆమెకు క్యాన్సర్ నిర్ధారణ అయినందున హాస్పటల్ కుటుంబ పోషణ అవసరాల నిమిత్తం సహాయం కోసం ఎదురుచూస్తున్నరు.వెంకమ్మ ఆమె భర్త వారి కుటుంబం గత 45 సంవత్సరాల నుంచి గాంధీ నగర్ లో నివాసం ఉంటున్నారు భర్త వెంకటేశ్వర్లు ఐటిసి పేపర్ బోర్డులో క్యాజువల్ గా పనిచేసే రిటైర్ అయి ఇంటి దగ్గరే ఉంటున్నారు వెంకమ్మ ఐటీసీ కాలనీలో మేనేజర్స్ ఇల్లల్లో పని చేస్తూ భర్తను నలుగురు కూతుళ్లను పోషించుకుంటూ వచ్చింది.కానీ కాల క్రమంలో ఆ కుటుంబాన్ని చిన్నచూపు చూసి ఆమెకు క్యాన్సర్ అనే మాయ రోగం వచ్చింది గత మూడు నెల క్రితం హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పిటల్స్ లో టెస్ట్ చేయగా క్యాన్సర్ అని నిర్ధారణ అయినది అప్పులు చేసి మరి హాస్పటల్స్ లో చూయించుకున్నారు అయినా సరే క్యాన్సర్ లాస్ట్ స్టేజి అని చెప్పి హాస్పిటల్లో చెప్పినారు.హైదరాబాద్ బసవతారక హాస్పిటల్ లో ప్రస్తుతం ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు ఈనెల 24వ తారీఖు హాస్పటల్ కి రమ్మని చెప్పినారు ఇప్పటివరకు అక్కడ ఇక్కడ చేతనైన కాడికి హాస్పిటల్స్ కి అప్పులు తెచ్చి ఆడపిల్లలు అల్లుళ్ళు అందరూ ఖర్చు పెట్టినారు.ఇప్పుడు హాస్పటల్ కి వెళ్లటానికి రూపాయి లేని దయనీయ స్థితిలో ఉన్నారు దాతలు ఎవరైనా ముందుకొచ్చి మాకు కొంచెం సహాయం చేస్తే వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వేడుకుంటున్నారు.ప్రాధేయ పడుతున్న సిహెచ్ వెంకమ్మ ఆమె భర్త వెంకటేశ్వర్లు నలుగురు కూతుర్లు...కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ 78280281708919643736

# ఒక్కసారి బీఎస్పీ పార్టీ కి అవకాశం ఇవ్వండి

## –బహుజనుల తలరాతలు మారుస్తాం –పినపాక నియోజకవర్గం ఇన్చార్జి ఆల్లెం కోటి



**పినపాక, అక్టోబర్ 18(మనం న్యూస్ ):** 50 ఏండ్లు కాంగ్రెస్,10 ఏండ్లు బిఆర్ఎస్ పాలించినా బహుజనులు తల రాతలు మారలేదని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి కోటి అన్నారు.పినపాక గ్రామంలో గడపగడపకు బీఎస్పీ పార్టీ ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తు పై గెలిచిన రేగా బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయాడని, వైయస్సార్ సిపి లో గెలిచిన పాయం వెంకటేశ్వర్లు అధికార పార్టీకి అమ్ముడుపోయారన్నారు. ఊసరవెల్లి సిగ్గుపడే విధంగా మరోసారి ప్రజలని మోసం చేయటకు సిద్ధమై, దోచిన సొమ్ము దాచిన సొమ్ము ,ధనబలం తో ప్రజల వద్దకు మరోసారి వస్తున్నారన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ప్రశ్నించి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. దళితవాడలో దళితులకు దళిత బంధు, మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం , ఇంటికో ఉద్యోగం,గృహలక్ష్మి పథకాలు అందలేదని, పోడు భూముల పట్టాలు ఇవ్వకపోగా ఆటవి అధికారులతో దాడులు చేయించి కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కూతవేటు దూరంలో సింగరేణి సంస్థ, బిటిపిఎస్ సంస్థ వున్న స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేక పోయారని అన్నారు. పార్టీ జండా మోసిన వాళ్ళకే పథకాలు ఇస్తున్నారని మండిపడ్డారు.వచ్చేది బీఎస్పీ పార్టీ ప్రభుత్వమే అని బిఎస్పీ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించిన పది సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల తలరాతలు మారుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి నల్లగట్ల రఘు, బిఎస్పి పార్టీ పినపాక నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షుడు వజ్జా శ్యామ్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జి కరుణాకర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సలీమ్ బాబా, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమళ్ళ మోహన్, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో 80 వేలు పట్టుకున్న పోలీసులు



**పినపాక, అక్టోబర్ 18(మనం న్యూస్ ) :** పినపాక మండలం ఈ.బయ్యారం జిల్లా చెక్ పోస్ట్ వద్ద బుధవారం ఎన్నికల అధికారులు, పోలీసులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేసి 80 వేల నగదును పట్టుకున్నారు. పోలీసులు ఈ నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు అప్పగించారు. సరైన ఆధారాలు చూపితే తిరిగి నగదును అందజేస్తామని తెలియజేశారు. బ్యాంకు నుండి తీసుకు వస్తున్నట్లుగా ఆధారాలు చూపించడంతో వారికి ఆ నగదును అందజేసినట్లుగా తెలియజేశారు

# రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

## –బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాం



**పినపాక, అక్టోబర్ 18(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాం నాయక్ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పినపాక మండల బిజెపి మండల అధ్యక్షులు ధూళిపూడి శివప్రసాద్ ఆధ్వర్యంలో దుగినేపల్లి, జానంపేట ,పొట్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టినటువంటి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం నిర్వహించారు. రాష్ట్రంలో, పినపాక నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మోరంపల్లి బంజర సర్పంచ్ దివ్యశ్రీ, మండల ఉపాధ్యక్షులు శేరు మల్లయ్య, భూత్ అధ్యక్షులు, కార్యకర్తల పాల్గొన్నారు

# యువతకు వాలీబాల్ కిట్లు అందజేత



**బూర్గంపహాడ్, అక్టోబర్ 18 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని చెరువు సింగారం గ్రామానికి చెందిన గొత్తికోయ యువతకు వాలీబాల్ కిట్లను బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్ కుమార్, అదనపు ఎస్సై నాగబిక్షం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని పెంచి పెద్ద చేసి మంచి చదువు చెప్పిస్తున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పట్టుదలతో చదువుకుని వున్నత శిఖరాళను అదురోహించాలీ అని ఈ సందర్భంగా యువతకు సందేశం ఇచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో దేశానికే ఆదర్శం

## ...మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో 2023 దేశానికే ఆదర్శంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే సంక ల్ప బలం ఉన్న గొప్ప నాయకుడని, కేసీఆర్ ఏ పథకం ప్రారంభిం చిన పేద ప్రజ ఎలు కోస మేనని అన్నారు. వృద్ధులకు వితంతువులకు అందిస్తున్న ఆసరా పెన్షన్ 2016 నుండి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ.3016 చేసి 5 సంవత్సరాల్లో రూ. 5016 చేస్తామని ప్రకటించ డంతో పింఛన్ పొందు తున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 93 లక్షల పైగా కుటుం బాలకు కేసీఆర్ బీమా వర్తింపజేయడంతో ప్రతి కుటుం బంలో ఆనందం వ్యక్తం అవుతుంద న్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు పథకం ఎకరానికి మొదటి సంవత్సరం రూ.12,000 చొప్పున ఇచ్చి తరువాత ప్రతి సంవత్సరం పెంచుతూ రూ. 16,000 ఇస్తామని ప్రకటించడంతో అన్నదాతల ఆనందానికి అవధులు లేవన్నారు. పేద మహిళలకు నెలకు రూ.3000 ఇస్తామని ప్రకటించ డంతో నిరు పేద మహిళలు కేసీఆర్ ను తమ ఇంటికి పెద్ద దిక్కుగా భావిస్తున్నారని అన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తు ండడం చూస్తుం టే అసెంబ్లీ ఎన్నికల్లో 100కు పైచిలుకు స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో ముచ్చటగా మూడోసారి అధికా రంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంటే నేనున్నా నంటూ నియోజకవర్గ ప్రజల హృదయాలను గెలుచు కున్న పాలేరు నియోజ కవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డిని ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకు నేందుకు నియో జకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# కార్యదర్శులు ప్రజలకు జవాబు దారితనంతో పని చేయాలి

## – డిఎల్పిఓ పవన్



**పినపాక, అక్టోబర్ 18(మనం న్యూస్ ):** పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబు దారితనంతో పని చేయాలని డిఎల్పిఓ పవన్ అన్నారు. బుధవారం పినపాక మండల మండల పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీ సెక్రటరీలు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహించాలని , పంచాయతీలలో త్రాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సెక్రటరీలను ఆయన ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో విద్యుత్ బకాయిలు లేకుండా చూడాలన్నారు. నిరుపయోగంగా ఉన్న మీటర్లను గుర్తించి విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామపంచాయతీలో సెక్రటరీలు తమ తమ విధులను సక్రమంగా నెరవేర్చాలన్నారు. బ్లీచింగ్ ,శానిటేషన్ పనులు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. కార్యదర్శులు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు విలువైన సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో రజక వృత్తిదారుల సమస్యలు చేర్చాలి

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనం ప్రతినిధి):** రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో రజక వృత్తిదారుల సమస్యలు చేర్చాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం వివిధ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలో రజక వృత్తిదారుల సమస్యలు చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగూడ రాంబాబు, చిటికెన ముసలయ్య బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, రజకవృత్తిదారులకు, సామాజిక భద్రత కై రక్షణ చట్టం, రజక ఫెడరేషన్ కు ప్రతిఏటా రూ:500 కోట్లు మరియు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదారులకు వృద్ధాప్య పెన్షన్ ,మెడ్రన్ దోబిఘట్లకు స్థలాలు, సోలార్ పవర్ ఏర్పాటు, లాండ్రీ వర్కర్సకి మోపెడ్ వాహనాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన జీ.వో అమలు చేయాలి, స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ లలో వర్గీకరణ చేయాలి, తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండి పైన ఏర్పాటు చేయాలని, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, వామపక్షాలు,ఇతర రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటిస్తున్న సందర్భంగా ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలికంగా రజకవృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ఆయా పార్టీల ఎన్నికల ప్రణాళికలు చేర్చి పరిష్కారానికి హామీ ఇవ్వాలని కోరుతున్నట్లు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ తెలిపింది.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడమే సిపిఐ లక్ష్యం



**దమ్మపేట, అక్టోబర్ 18(మనం న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడమే సిపిఐ ల క్ష్యమని ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ యార్లగడ్డ భాస్కర్‌రావు పేర్కొన్నారు. దమ్మపేట సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మెచ్చ నాగేశ్వరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సిపిఐ భాగస్వామ్యంతో గెలిపిస్తే ప్రజలను మోసం చేసి టిఆర్ఎస్ చేరారని, నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమే ధ్యేయంగా సిపిఐ పని చేస్తుందని తెలిపారు. 2004లో, 2009లో,2014లో,2018లో, సిపిఐ బలపర్చిన అభ్యర్థుల గెలుస్తూ వచ్చారని, 2023లో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి అశ్వరావుపేట నియోజకవర్గంలో గెలుస్తాడని అన్నారు. రెండున్నర సంవత్సరాల క్రితం అధికార టిఆర్ఎస్ పార్టీలో చేరిన మెచ్చా నాగేశ్వరరావు ప్రజలకు ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదన్నారు. ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని ఒక్క రేషన్ కార్డు ఇప్పించలేదని అన్నారు. దళిత బంధు అని చెప్పి మండలానికి 30 మందికి ఇచ్చి ఒక్కొక్క లబ్దిదారు నుంచి మూడు నుంచి ఐదు లక్షల వరకు కమిషన్ వసూలు చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు తంగేళ్ల ముడీ శివకృష్ణ సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ ఏఐటీయూసీ కార్యదర్శి బెజవాడ రాము ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి బత్తుల సాయి మహిళా సమాఖ్య నాయకురాలు జాన్ బి వీరలక్ష్మి గాజు బోయిన కృష్ణవేణి నక్క నాగమణి సీనియర్ నాయకులు కుకలకుంట సత్యనారాయణ రాపోలు శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు

## గడప గడపకు కాంగ్రెస్

..పేదవాడికి,రైతన్నలకి అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

..మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, అక్టోబర్ 18 (మనం న్యూస్) :** మణుగూరు మండలంలోని దమ్మక్కపేట పంచాయతీ చిక్కుడుగుంట, దమ్మక్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వారి నుండి పండు ముసలి వరకు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో మోసపోయారని అన్నారు. ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చినా నిరుద్యోగ భృతి, అర్హులకు డబుల్ బెడ్ రూం తో పాటు, దళిత ముఖ్యమంత్రి, అర్హులకు దళిత బందు, బీసీ బందు వంటి పథకాలతో పాటు దాదాపు ప్రభుత్వం అమలు కాలేదన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. పేదవాళ్లకి, రైతన్నలకు తోడుగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే నన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు రాష్ట్రంలోనే లేదన్నారు. అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇల్లు, రైతుభరోసా ,చేయూత, గృహజ్యోతి,మహాలక్ష్మి ,యువవికాసం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రమాణ స్వీకారం రోజే సంతకం పెట్టే శ్రీకారం చుడతారని, రైతన్నలకు ఉచిత కరెంటును అందించి రైతులను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాయం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో బతుకమ్మ సంబరాలు..

...పాల్గొన్న తెలుగు రాష్ట్రాల ప్రజలు



**భద్రాచలం, అక్టోబర్ 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు సాటి చెప్పాలని ఉద్దేశంతో అమెరికాలోని తెలంగాణ మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నారు .అందులో భాగంగానే భద్రాచలం పట్టణానికి చెందిన చిన్నారులు ,మహిళలు పథకమ్మ సంబరాలు పాల్గొన్నారు. ఆ సంబరాల్లో ప్రగతి రావు, సింధూ, సునీతా తదితరులు పాల్గొన్నారు.

## తెల్లం వెంకట్రావు ని సన్మానించిన రజక సంఘం



**భద్రాచలం, అక్టోబర్ 18( మనం న్యూస్) :** రాజీవ్ నగర్ కాలనీ వాస్తవ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫాం అందజేసిన సందర్భంగా రజక సంఘం నాయకులు కాలనీకి ఆహ్వానించి శాలువతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీ వాస్తవ్యులు కాసిం హనుమంతరావు,ముదిగొండ సత్యం సేవంతల ,రాము, ఖమ్మంపాటి అరుణ్, పార్టీ వెంకటేశ్వర్లు, సిరికొండ సీతయ్య , రాయల శ్రీను, హరిబాబు, మండల అధ్యక్షులు అరకిల తిరుపతిరావు, మహిళా మండల అధ్యక్షురాలు జాస్తి గంగా భారతి ,ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి,పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ ,రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్,మామిడి పుల్లారావు, బొంబోతుల రాజీవ్, లకావత్ వెంకటేశ్వర్లు ,కాపుల శ్రీను, గాడి విజయ్ ,వెంకట్ భానుప్రసాద్, నవాబ్ ఇతర కార్యకర్తలు అక్కడ స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పిండిప్రోలు ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**తిరుమలాయపాలెం,**



**అక్టోబర్ 18(మనం న్యూస్):**

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ సెంటర్లు అమ్మవారిని అలంకరించిన మండపాల్లో ప్రతిష్టించి ఎంతో ఉత్సాహంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు ప్రతిరోజు వివిధ అవతారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ వారు కోరుకున్న కోరికలను తీరుస్తున్నారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలుపుతున్నారు మూడో రోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ప్రతిరోజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించే వారికి ప్రకాష్ పూజారి వేదమంత్రాలు మధ్య అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో ప్రజలంతా సుఖశాంతులతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కావిటి రోషం చామకూరి శ్రీనివాస్ ఉడుగుల బిక్షం విగ్రహ దాత చామకూరి రవీందర్ దంపతులు కటోజు రామ్మూర్తి చామకూరి చంద్రయ్య కటోజు సాయి నాతి వినయ్ నాతి ప్రశాంత్ చామకూరి వీరబాబు చామకూరి నందు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి

... సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలివ్వాలి
... సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి




**చర్ల, అక్టోబర్ 18 (మనం న్యూస్):** వలస ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావుడిమాండ్ చేశారు. బుధవారం చర్లలో నూప పోతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. చర్ల మండలంలో మూడు తరాలుగా జీవిస్తున్న మూలవాసులైన ఆదివాసి ( గొత్తి కోయ ) గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. వలస సాకుతో ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలు నిలిపివేయటం వలన చదువుకున్న పిల్లల భవిష్యత్తు చదువుకోవాల్సిన పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎస్టి, కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేలా వెంటనే తెలంగాణ ప్రభుత్వం గెజిట్ లో ( గొత్తి కోయ) తెగను చేర్చాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పుడు ఎందుకు నిలిపివేశారని అన్నారు. ఇవ్వకపోతే పోరాటాలను ఉధృతం చేయవలసి వస్తుందని హెచ్చంచారు. ఇప్పటికే సర్వే చేసిన పోడు భూములకు హక్కు పత్రాలు తక్షణమే ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, దేవరపల్లి మాజీ ఎంపీటీసీ తెల్లం లక్ష్మీనారాయణ, సర్పంచ్ కారం సమ్మయ్య, మాజీ సర్పంచ్ నూప తిరుపతిరావు,మడకం ముత్తయ్య,సత్యనారాయణ,చంటి, నూప లక్ష్మణ్, ఇర్పా రామారావు,నూప మోతీర్, విజయ్, మడకం రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి అక్రమ ఇసుక జాతర

..... పట్టించుకోని అధికార యంత్రాంగం ..... అర్ధరాత్రి అక్రమ తోలకాలు మొదలెట్టిన ఇసుకాసురులు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 18 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ నడిబొడ్డున అర్ధరాత్రి అక్రమ ఇసుక తోలకాలు జోరందుకున్నాయి. గోదావరి గర్భంలో అక్రమాల ఇసుక జాతర ఇసుకాసురులకు కాసుల పంట పండిస్తుంది. గత నాలుగు రోజులుగా అర్ధరాత్రి వేళల్లో అక్రమ ఇసుక తోలకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ట్రెంచ్ కొట్టారు. అయినా అక్రమ తోలకాలను ఆగలేదు. అదే రోజు రాత్రికి జోరుగా ఇసుక తోలకాలు ఊపందుకున్నాయి. అధికారులు నామ మాత్రపు చర్యలతో సరిపెట్టుకోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చూసీ చూడనట్లు వ్యవహరించడంలో ముడుపుల మహత్యమే కారణమా అనే సందేహాలు సర్వత్ర వెలువెత్తుతున్నాయి. ఈ సహజ వనరుకి గండికొట్టి ప్రభుత్వ ఆదాయాన్ని మింగేసే ఇసుకాసురులను అరికట్టడం లో అధికారులు ఇకనైనా ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలని మండల ప్రజలు అంటున్నారు.

# పిఓ చెప్పినా స్పందించని అధికారులు..

..పెద్దవాగు బ్రిడ్జి కోతకు గురై 4 నెలలు .. పట్టించుకోని అధికారులు..
..టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు





**కరకగూడెం, అక్టోబర్ 18 (మనం న్యూస్):** కరకగూడెం మండలం , పక్కన ఉన్న వంతెన వరదలకు తెగిపోయి నాలుగు నెలలు కావస్తున్నది. తట్టెడు మట్టి పోయేలేకపోయారని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందా మధు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పెద్దవాగు భారీ వర్షాలకు తెగిపోయి రాకపోకలు నిలిచిపోవడంతో రెండు గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. పిల్లలు బాలింతలు అత్యవసర సేవలు అందించాలన్న వాగు దాటాల్సి వస్తుందని. చనిపోయిన శవాలను మంచం సహాయంతో వాగు దాటి ఇంటికి చేర్చే అవస్థలు పట్టిందని ఆయన అన్నారు. 21వ శతాబ్దంలో కూడా పాత రోజులను తలపిస్తూ మరమ్మత్తులు చేపట్టకుండా అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నేరేతనట్టు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ రిటర్నింగ్ అధికారి భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ పెద్దవాగును పరిశీలించి త్వరితగతిన తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించిన అధికారులు అటువైపు చూడడం లేదని ఆయన అన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాలలో అధికారులను నాయకులను రెండు గ్రామపంచాయతీల ప్రజలు తరిమికొడతారని ఆయన అన్నారు.

## దసరా పండుగ పస్తులేనా...?

**జిల్లా గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా తార ప్రసాద్**



**మణుగూరు, అక్టోబర్ 18 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్స్ పట్ల, వారి కుటుంబ సభ్యుల పట్ల పెద్ద మనసుతో ఆలోచన చేసి తెలంగాణ రాష్ట్ర పెద్ద పండుగ అయిన దసరా పండుగ నాడు , హక్కుగా, చేసిన పని రోజులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని జిల్లా గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా తార ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలను చెల్లించకుండా గెస్ట్ లెక్చరర్స్ కుటుంబాలను పస్తులతో ఉంచేలా ఉన్నారని ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆశ్వాపురం మండలం నుండి, జిల్లాలో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్స్ అందరి తరపున సంబంధిత జిల్లా విద్యాధికారి సులోచన రాణి తో ఫోన్ లో మాట్లాడారు. గెస్ట్ లెక్చరర్స్ ఆకలి బాధలను విన్నవించారు. భవిష్యత్తులో అయిన ప్రతి నెల జీతాలను చెల్లించాలని విన్నవించారు.

## అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎస్పి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర మరియు అంతర్ జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి వెల్లడించారు. అక్రమంగా నగదు మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. జిల్లాలో 12 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను,10 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ పది రోజులలో చేపట్టిన తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 24 లక్షల 55 వేల 800 ల రూపాయల నగదును, రూ.25 లక్షల విలువ గల గంజాంయి ,రూ.1 లక్ష 77 వేల 800 విలువ గల అక్రమ బెల్లం ను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. బుధవారం జులూరుపాడు, భద్రాచలం,బూర్గంపాడు ,అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## 108 వాహనం పరిశీలన

**సమస్యలు తలెత్తితే మా దృష్టికి తీసుకరావాలి**

**జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్**



**ఆళ్లపల్లి, అక్టోబర్ 18(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా మండలంలోని ప్రభుత్వ వైద్యశాలకు అందజేసిన 108 వాహనాన్ని జిల్లా కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనానికి సంబంధించిన పరికరాలను పరిశీలించి వారికి వివరించారు. 108 వాహనంకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి, వాహనంకు ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీల్లో భాగంగా పైలెట్ పరమ సునీల్ కుమార్ ఈఎంటి భాగ్యమ్మ పాల్గొన్నారు

# ఎస్‌బిఐటిలో కొౌలాబెరా కంపెనీ వారి ప్రాంగణ నియామకాలు




**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళజాతి కంపెనీ కొౌలాబెరా వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అర్హులైన 254 మంది సి.యస్.సి. ఈ.సి.ఈ. ఈ ఈ ఈ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వీరిలో 153 మంది తదుపరి రౌండ్కు అర్హత సాధించినట్లు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కొరా కంపెనీకి ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనంగా 3.50 లక్షల రూపాయలు అభిస్తుందని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులకు విధ్యార్జన తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎల్లప్పుడు అగ్రగామిగా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు అకాడమిక్ తరగతులతో పాటు వారికి శిక్షణ కోసం వివిధ కంపెనీల ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్, సిస్కో, నెట్ వర్కింగ్, ఫైథాన్ ట్రైనింగ్, ఎ.డబ్ల్యూ.యస్., సర్టిఫికేషన్ మొదలైన వాటిలో శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారానే కళాశాల గత కొన్ని సంవత్సరాలుగా 251, 275, 294 నియామకాలతో జిల్లాలోనే అగ్రగామిగా కొనసాగుతుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డ్ఛా జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు సరైన శిక్షణ అందించటానికి ఇన్ఫోసిస్, ఐసిటి అకాడమి, టాస్క్, కోడతంత్ర తదితర సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డ్ఛా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు 'లెర్నింగ్. బై డూయింగ్' అనే నినాదంతో విద్యతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేటట్లుగా వారికి సరైన రీతిలో శిక్షణ అందించడానికి కళాశాల ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తు ఏర్పరుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొలబెరా కంపెనీ ప్రతినిధులు సర్వదా త్యాగి, ధృవ, విద్య, అనిమేష్ శర్మ, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డ్ఛా అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయంలో వైభవంగా బతుకమ్మ సంబురాలు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనంప్రతినిధి):** సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యాలయం మరియు కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని శాఖలలో పని చేసే మహిళా ఉద్యోగులు వైభవంగా బతుకమ్మ సంబురాలలో బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. సింగరేణి లో కంపెనీ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల్లోనూ ఈ పర్వ దినాలను కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఈ రోజు అట్ల బతుకమ్మ ను నిర్వహించుకుంటున్నామని తెలిపి బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు. అనంతరం జీఎం( పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే బసవయ్య మాట్లాడుతూ, మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనన్నారు. జిఎం (పర్సనల్), ఈఈ సిఎస్ఆర్ కవితా నాయుడు మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతమంది మహిళలు ఒక్క చోట ఈ బతుకమ్మ పండుగ లో పాల్గొనటం చాలా సంతోషం అని అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులతోపాటు బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రధమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న అందరికీ ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమములో సిఎంఓ పి.సుజాత, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) నారాయణ రావు, ఏసిఎంఓ సునీల, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, ఉద్యోగులు , సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పాలకులు విఫలం

- ఉల్వనూర్ లో 24 గంటల వైద్య సేవలు అందించాలి
-అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనంప్రతినిధి):**

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వైద్య సేవలు అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ విమర్శించారు.మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్ష్మీదేవిపల్లి, చింతగుప్ప, మందేరుకలపాడు, కారేగట్టు, సరేకల్లు గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ లక్షకు పైగా జనాభా కలిగిన పాల్వంచ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కనీసం అంబులెన్స్ లేకపోవడం బాధాకరమన్నారు. మారుమూల ప్రాంతాలోని ప్రజలకు విషసర్పాలు కాటువేసిన,అత్యవసరంగా వైద్యం అవసరం వచ్చిన సాయంత్రం 4 దాటితే వైద్యులు అందుబాటులో ఉండటం లేదని,విష జ్వరాలు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు.ఉల్వనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు.బీఎస్పీ అధికారంలోకి వచ్చాక ఏట రూ.ఇరవై ఐదు వేల కోట్ల ఆరోగ్య బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రతి ముప్పై వేల గ్రామీణ జనాభాకు కొత్త ఆదర్శ ప్రజారోగ్య కేంద్రం,ప్రతి నియోజకవర్గానికి 200 పడకల అంతర్జాతీయ స్థాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పాల్వంచ మండల, పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్ళపూడి ప్రవీణ్, కేతిని కుమారి, ఎర్రంశెట్టి రాజేశ్వరి, వెంకన్న, ఏడెల్లి మర్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ శ్రీవాణికి ఉద్యోగం

## సమాజంలో సముచితం స్థానం : కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం బ్యూరో):** సామాన్య పౌరులతో పాటు ట్రాన్స్జెండర్స్‌కు కూడా ఉపాధికల్పనలో అవకాశాలు ఇచ్చి, సమాజంలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఈ నెల 15వ తేదీన వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ఆఫీసు సబార్డినేట్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న గట్టుసింగారం గ్రామానికి చెందిన, ప్రస్తుతం వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న బత్తుల వీరన్న, లక్ష్మి దంపతుల కుమార్తె ట్రాన్సజెండర్ బత్తుల శ్రీవాణి, జిల్లా కలెక్టర్ ని సంప్రదించి, ఉపాధికి ఉద్యోగకల్పన చేయాల్సిందిగా విన్నవించుకున్నారు. బత్తుల శ్రీవాణి విన్నపానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ఆమె విద్యార్హత ననుసరించి ఖమ్మం వైద్య కళాశాలలో ఆఫీసు సబార్డినేట్గా నియమించడం జరిగింది.

# భానుశంకర్ పార్థీవదేహానికి నివాళులు హార్పించిన వివిధ పార్టీల నాయకులు





**కరకగూడెం, అక్టోబర్ 18 (మనం న్యూస్):** కరకగూడెం మండలం చొప్పలా పంచాయతీ శ్రీరాంగాపురం గ్రామానికి చెందిన ఎట్టి నరసయ్య కుమారుడు ఎట్టి భానుశంకర్ (30) అనారోగ్యం తో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, వివిధ పార్టీ నాయకులు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జవ్వాజి రాధా సమ్మయ్య ఉపసర్పంచ్ బోడ ప్రశాంత్ ఎస్టి సెల్ అధ్యక్షులు రాజబాబు నిట్ట ప్రభాకర్ కటకం నరసింహులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కటారు నాగే శ్వరరావుకు కమల్‌రాజు పరామర్శ



**బోనకల్, అక్టోబర్ 18(మనం న్యూస్):** బొనకల్ మండలంలోని సీతానగరం లో బిఆర్ఎస్ నాయకులు కటారు నాగేశ్వరరావు కుమారుడు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న జెడ్పీ ఛైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు వారి కుటుంబాన్ని పరామర్శించారు. సానుభూతి తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగఎస్.బి. ఎస్బి ఐటి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** తెలంగాణా ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఎస్బిఐటి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఖమ్మం ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి విద్యా సంస్థల ప్రాంగణం లో విద్యార్థులు బుధవారం బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు తీరొక్క పూలు తీసుకొచ్చి బతుకమ్మలను పేర్చి వాటిని ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ ఆట,పాటలతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణా రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఈ పండుగను 2014 లో అధికారికంగా నిర్వహించిందని తెలిపారు. తెలంగాణా ఉద్యమం సందర్భంగా వివిధ దేశాలలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు బతుకమ్మ పండుగ ను జరుపుకొని ఈ పండుగ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని వెల్లడించారు . ప్రపంచం లోనే స్త్రీల కోసం ఉన్న ఏకైక పూల పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని, పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో ఈ పండుగ వచ్చి భూమితో,జలంతో మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుందని తెలిపారు.ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు బొడ్డెమ్మ (మట్టితో చేసే దుర్గా దేవి బొమ్మ) ని బతుకమ్మతో పాటు చేసి ఆట,పాటలతో పూజలు చేసి నిమజ్జనం చేస్తారని వివరించారు.ఈ చరిత్ర,తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలు నేటి యువత కు తెలియజేయాలనే ఖమ్మం ఆర్జేసి విద్యా సంస్థల యాజమాన్యం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.భవిశ్యత్ లను ఈ తరహా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గుండాల కవిత,ఖమ్మం నగర మహిళా ప్రముఖురాలుయర్రం లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి, ఇంచార్జీ లు ఉపేందర్, వెంకట రెడ్డి, సునంద,జ్యోతిర్మయి లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.....

# బిజెపి, బిఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలను తిప్పి కొట్టాలి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపు



**నేలకొండపల్లి, అక్టోబర్ 18(మనం న్యూస్):** కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న అవకాశవాద రాజకీయాలను తిప్పి కొట్టాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చెరువుమాదారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏరదేశి పుల్లయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మరోసారి మోసం చేసేందుకు ముందుకొస్తున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగా సమాజంలో సామాన్య పౌరుడు ప్రధానంగా మహిళలు స్వేచ్ఛగా బతుకు సాగించే పరిస్థితి లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిని అక్రమంగా అరెస్టులు చేసి కేసులు బనాయించి జైలుకు పంపిస్తూ నియంత పాలన సాగిస్తున్నారన్నారు. ఆయా పార్టీల అసమర్ధ విధానాలను తిప్పికొట్టేందుకు రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు కలిసి వచ్చే శక్తులతో ముందుకు సాగుతామన్నారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో కలిసి పని చేసేందుకు రాష్ట్రస్థాయిలో పొత్తులపై చర్చలు జరుగుతున్నాయన్నారు. చర్చలలో సిపిఐ(ఎం)కు గౌరవంగా ఉండే స్థానాలు కేటాయించకుంటే, పాలేరుతో సహా రాష్ట్రంలో బలమైన అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ చేస్తుందన్నారు. సీనియర్ నాయకులు ఏరదేశి పుల్లయ్య త్వరగా కోలుకొని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అవసరమైన సలహాలు, సూచనలు, సేవలు అందిస్తారని ఆకాంక్షించారు. పుల్లయ్యను పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి, ఎస్ కే మహిముద్, పాలకుర్తి బోడయ్య, నాగవల్లి తిరుపయ్య, ఎస్.కె మజీద్, కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

# ఉపాధిహామీ రోజు కూలీ రూ.600 లు ఇవ్వాలి

## వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి షేక్ మహిముద్



**నేలకొండపల్లి, అక్టోబర్18(మనం న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్కే మహవమూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం మండలంలోని చెరువుమాదారం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు తగ్గించిందని విమర్శించారు. ఉపాధి హామీకి తగ్గించిన నిధులను వెంటనే మంజూరీ చేయాలని, కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని, పని దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసారు. మోడీ ప్రభుత్వంలో దేశంలో మహిళలపై, మైనార్టీలపై, దళిత, గిరిజనులపై నిత్యం దాడులు జరుగుతున్నాయనీ వ్యక్తం చేశారు. దాడులు, దౌర్జన్యాలు ఆపాలనీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, పరిరక్షించాలని కోరుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి వినతి పత్రం అందించటానికి సంతకాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రి దేగల ఎల్లమ్మ, సూరమ్మ, నాగమణి, లక్ష్మీ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి విజయకుమార్

– సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ గంగవరపు విజయ్ కుమార్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఎంవి, పాలెం గ్రామంలో 25వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. తొలుత స్మారక స్థూపానికి, విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలను నిర్వహించారన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేసిన నాడే మనం అర్పించే నిజమైన నివ్వాలని ,నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి నాయక్, మండల సమితి సభ్యులు పాసంగుల చంద్రరావు( సొసైటీ డైరెక్టర్), ఏలూరు భాస్కర్, గ్రామ శాఖ కార్యదర్శి రావెళ్ల వెంకటేశ్వరరావు, శాఖసభ్యుడు పంగా నాగయ్య ,మహిళా కామ్రేడ్స్ పాల్గొన్నారు.

# బాణోత్ మదన్ లాల్ కు ఆహ్వాన పత్రిక అందించిన మహాలక్ష్మీ ఆలయ చైర్మన్



**వైరా టౌన్, అక్టోబర్ 18(మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం లో జరిగే దేవి నవరాత్రుల మహోత్సవ సందర్భంగా ఈ నెల 22న జరిగే బతుకమ్మ సంబరాల్లో పాల్గొనాలని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను ఆలయ కమిటీ చైర్మన్ ఓర్సు శ్రీనివాసరావు ఆహ్వాన పత్రికను అందించారు .ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఓర్సు శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,బీఆర్ యస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు,వనమా విశ్వేశ్వరావు,పట్టణ అధ్యక్షుడు మద్దేల రవి,శీలం వెంకట్రామీ రెడ్డి,మాదినేని ప్రసాద్,వల్లేపు రాము, బత్తుల లింగారావు, బత్తులలు వెంకటేష్, బండారు వాసు ,దేవళ్ళ శ్రీను, బత్తుల ఫణి, దేవళ్ళ శ్రీరాములు, వేముల శివ, వేముల రవి, చింతల రామస్వామి, ఓర్సు రాజు ,దేవల్ల క్రీష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండల ప్రజా ప్రతినిధులతో మదన్ లాల్ సమావేశం



**వైరా టౌన్, అక్టోబర్ 18(మనం న్యూస్):** వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ బుధవారం వైరా లో మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వార్డు కౌన్సిలర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ సంక్షేమ పథకాలను తెలుపుతూ పీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరిని కలవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అంటే గుర్తుకు వచ్చేది ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన .రానున్న 40 రోజుల్లో ప్రతి బీఆర్ఎస్ సైనికుడు ప్రచారంలో ముందుకు పోయి కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని మదన్లాల్ కోరారు .ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌తో బతుకమ్మ వేడుకలు

## పాల్గొన్న కలెక్టర్ విపి గౌతమ్, సీపి విష్ణు ఎస్.వారియర్



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** బుధవారం నూతన కలెక్టరేట్ లో రెండోరోజు బతుకమ్మ వేడుకలు వినూత్నంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో సి విజిల్, ఎన్నికల సంఘం లోగో ముగ్గులు వేసి, స్వీప్ కార్యక్రమం ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగం పై నినాదాలు, ప్లే కార్డులు బతుకమ్మల వద్ద ప్రదర్శిస్తూ, ఓటు కు సంబంధించి పాటలు పాడుతూ కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది బతుకమ్మ ఆడారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు సి విజిల్ ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి డౌన్లోడ్ చేసుకోవాలని, యువత కు అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించాలని అన్నారు. దేశమంతా పండుగలా వస్తున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను ప్రతిఒక్కరు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.

# కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గడపగడపకు వివరించాలి



**నేలకొండపల్లి, అక్టోబర్ 17(మనం న్యూస్):** నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లపల్లి కాంతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు కు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల వలె కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జా రమ్య, రైతు సమన్వయ అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి, నాచేపల్లి సొసైటీ డైరెక్టర్ నల్లాని మల్లిఖార్జున రావు, మండల నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుక్కల సామేలు, సదాశివపురం సర్పంచి యాతాకుల లక్ష్మి, గ్రామ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి కొమ్ము గోపాలకృష్ణ, చిర్ర అంజి, జిల్లపల్లి అశోక్, జిల్లపల్లి నాగరాజు, చిర్ర రాజా, నోచిన నాగరాజు, గ్రామంలో గ్రామ శాఖ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పువ్వాడ సతీమణి వసంతలక్ష్మి ప్రచారం



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తు మంత్రి సతీమణి వసంత లక్ష్మి ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు ఆధ్వర్యంలో డివిజన్ లో ఇంటింటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు. అత్యధిక మెజారిటీతో మంత్రిని గెలిపించాలని కోరారు.

# భవితకు భరోసా జాంభవవారసులు

## భవిత వెన్నుముక ఆపరేషన్ కు జాంబవవారసులం గ్రూపు ఆర్ధిక సహాయం మానవత్వం చాటుకున్న గ్రూప్ సభ్యులు



**ఖమ్మం , అక్టోబర్ 18(మనం న్యూస్):** వెన్నుముక నొప్పితో బాధపడుతున్న చాట్ల భవితకు జాంబవవారసులం గ్రూపు సభ్యులు ఆర్థికసాయం అందించి భవిత ఆరోగ్యానికి భరోసా కల్పించారు. ఖమ్మం జిల్లా, చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల శ్రీను, ప్రసన్న దంపతుల కూతురు చాట్ల భవిత గత కొంతకాలంగా వెన్నుముక నొప్పితో బాధపడుతూ ఉంది. ఆపరేషన్ చేసుకునే ఆర్థిక స్తోమత లేదు. వెన్నెముక ఆపరేషన్ కొరకు సుమారు 3 లక్షల రూపాయలు కావాల్సి ఉండగా ఖమ్మం జాంబవవార సులం గ్రూపు సభ్యులంతా కలిసి 42,500 రూపాయలను అదే గ్రామానికి చెందిన కారుమంచి యశోద, చెట్టిపోగు సైదమ్మల చేతులమీదుగా బుధవారం భవిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇలా ఎంతో మందికి రక్తదానం, ఉన్నత చదువులకొరకు, అత్యవసర ఆపరేషన్ల కొరకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదవారికి సాయం చేస్తున్న 'జాంబవవా రసులం' వాట్సాప్ గ్రూప్ సభ్యులు ఎంతో మందికి ఆదర్శం. ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకటేశ్వర్లు, చేకూరి వీరబాబు, పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, గురిజాల నరేష్, పడిశాల రాజేష్, ఆరెంపుల అశోక్ పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అనైతికం: తెల్లం వెంకట్రావు



**భద్రాచలం ,అక్టోబర్ 18( మనం న్యూస్) :** నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన నిధులు దుర్వినియోగం ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అనైతికం అని టిఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకటరావు పేర్కొన్నారు. 73 ఏళ్ల వయసు చంద్రబాబును విచారణ నిమిత్తం 40 రోజులుగా జైల్లో ఉంచడం అనేది చాలా బాధాకరమని,అదే విధంగా ఆయనను కలిసేందుకు లీగల్ ములక్కాత్ తగ్గించటం అన్యాయమని వెంకటరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ విచారణ వేగవంతం చేసి చంద్రబాబు నాయుడు కి బెయిల్ మంజూరు చేయాలని కోరారు .తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేసి భద్రాచలం అనేక రకాలుగా అభివృద్ధి చేసిందని దాని మూలంగానే ఈరోజు వరదల సమయంలో భద్రాచలం ప్రజలు ఇబ్బంది లేకుండా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం వయసుని దృష్టిలో పెట్టుకుని బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

# అమరలింగేశ్వరస్వామి ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** టిఎన్‌జిఓస్ కాలనీ రోడ్ నెంబర్ 6లో శ్రీ అమర లింగేశ్వర స్వామి ప్రాంగణంలో స్థానిక మహిళలు బుధవారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ ఆటతో పాటు కోలాటం వేయడం అందరినీ ఆకట్టుకుంది. పద్మజ,మంజుల, రాధా, జానా దేవి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పువ్వాడ



**ఖమ్మం, అక్టోబర్ 18(మనం న్యూస్):** ఖమ్మం నగరం 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లోని పోలీస్ లైన్ నందు దడాల రఘు, కనకదుర్గా భవాని అధ్వర్యంలో శ్రీ కనకదుర్గా దేవి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి, నాగండ్ల కోటి, పల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దానమ్మకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**మధిర, అక్టోబర్ 18(మనం న్యూస్):** మండల పరిధిలోనినక్కలగరుబు గ్రామానికి చెందిన దోర్నాల కృష్ణ తల్లి దానమ్మ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా వారి మృతదేహానికి ఏఎంసీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ చావ వేణు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల భాస్కర్ రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి,మునగా వీరబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కటికల వెంకట సత్యనారాయణ రెడ్డి,చంపసాల కృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించి సానుభూతిని తెలియజేశారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొర్రూరు, అక్టోబర్ 18 (మనం న్యూస్):** డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి విద్యార్థులు, అధ్యాపకులు ఆడి పాడి సందడి చేశారు. ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాము ఆయే సందమామ... చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... అంటూ పాటలు పాడారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం పుష్పవనంగా ఆవిష్కృతమైంది. అనంతరం బతుకమ్మలను సమీప నీటి కొలనులో నిమజ్జనం చేశారు.మహాలయ అమావాస్య నాడు మొదలైన ఉత్సవాలు అశ్వయుజ అష్టమితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ మాట్లాడుత ా.....బతుకమ్మ ప్రకృతి పండగ అని, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని తెలిపారు. ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, భక్తి భావనలు బతుకమ్మ పండుగలో నిబిడీకృతమై ఉంటాయని గుర్తు చేశారు. ప్రపంచంలో పూల పండుగ జరుపుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ , అన్నపూర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, అనిత, శివ, చారి , రాజేష్, అలీ తదితరులు పాల్గొన్నారు.




# మీ సంపూర్ణ మద్దతు కావాలి

## ఎమ్మెల్యే రెడ్యానాయక్ విజ్ఞప్తి



**కురవి, అక్టోబర్ 18 (మనం న్యూస్):** కురవి మండల కేంద్రానికి చెందిన మాజీ ఆలయ చైర్మన్ మేక దామోదర్ రెడ్డి,సీనియర్ నాయకుడు నూతక్కి వెంకటేశ్వర రావు ను మర్యాదగా పూర్వకంగా కలిసి ఈ ఎన్నికల్లో మీ మద్దతు నాకు ఇవ్వాలని కోరారు.మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాకు ఉండాలని విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే వెంట బి ఆర్ఎస్ జిల్లా నాయకులు బాజ్జూరి పిచ్చిరెడ్డి, బి ఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్, బి ఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు నూతక్కి నరసింహా రావు,కురవి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనతం విజయ్,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కిన్నెర మల్లయ్య,భద్రయ్య,ఇరుగు వెంకన్న,ఎ ల్లికార్జున్, మల్చూర్,ఉపేందర్ తదితరులు ఉన్నారు.



# వైభవంగా అట్ల బతుకమ్మ వేడుకలు

**గార్ల, అక్టోబర్ 18 (మనం న్యూస్):** బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా గార్ల మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం 5వ రోజు అట్ల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు వైభవంగా నిర్వహించారు. వివిధ రకాలైన పూలతో అలంకరించి గౌరమ్మలతో పేర్చిన బతుకమ్మ లను ఎత్తుకొని ఊరేగింపుగా స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి చేరుకొని పేర్చిన బతుకమ్మలను ఒక చోట ఉంచి మహిళలు, యువతులు, చిన్నారులు సామూహికంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అట్ల బతుకమ్మ వేడుకల సందర్భంగా వివిధ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, మండలంలోని అయా పంచాయతీ



ల సర్పంచ్ లు,గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## ఎలక్షన్ కమిషన్ ఆదేశాల అమలుకు పూర్తి అవగాహనతో ఉండాలి

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**



**మహబూబాబాద్, అక్టోబర్.18(మనం ప్రతినిధి):** ఎలక్షన్ కమిషన్ వారు జారీ చేసిన ఆదేశాల అమలుకు పూర్తి అవగాహనతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రానున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి, మాస్టర్ ట్రైనింగ్ బృందంతో అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్ల ద్వారా ఎన్నికల ప్రత్యేక అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో ఎలక్షన్ కమిషన్ వారు జారీ చేసిన ఆదేశాలను ఎన్నికల ప్రత్యేక అధికారులు, సిబ్బంది అమలు చేయాల్సిన అంశాలను ట్రైనింగ్ బృందం అవగాహన పరచాలని అందుకు సంబంధించిన మెటీరియల్ ను తయారు చేసుకొని ప్రతీ ఒక్క అంశం అందులో పొందుపరచి అధికారులకు అర్థవంతమైన విధంగా తెలియజేయాలని మాస్టర్ ట్రైనర్స్ అందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. ముందుగా శిక్షణ అధికారులు ఎలక్షన్ కమిషన్ వారు కొత్తగా చేర్చిన అంశాలకు సంబంధించిన మాన్యువల్ లో నిశితంగా చదివాలన్నారు. ఎలక్షన్ విధులలో పనిచేసే వివిధ విభాగాలకు చెందిన అధికారులకు, సిబ్బందికి అన్ని రకాల అంశాలు తెలిసేలా బృందాల వారీగా నివేదికలు తయారు చేసి ఇవ్వాలని అన్నారు. విధులలో ఉన్న అధికారులకు, ప్రత్యేక సిబ్బందికి విధులపై అవగాహన శిక్షణ అనంతరం అట్టి అంశాలపై ఏ మేరకు పట్టు సాధించారో పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎలక్షన్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

## కోడ్ పేరుతో పండుగ సంతోషానికి దూరం చేస్తారా..?

**– ఎన్నికల కోడ్ను అడ్డుపెట్టుకొని నిధులు మళ్లించుకునే కుట్ర**
**– 20న హెడ్డాఫీస్ ముట్టడి, 21న ఒక్క రోజు టోకెన్ సమ్మె**
**– వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనంప్రతినిధి):** ఎన్నికల కోడ్ పేరుతో సింగరేణి కార్మిక కుటుంబాలకు పండుగల సంతోషానికి దూరం చేయడం దుర్మార్గమైందని, కార్మికుల కష్టార్జితం చెల్లింపు విషయంలో ముడిపెట్టడమేంటని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య అన్నారు. స్థానిక శేషగిరిభవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. లాభాలవాటా చెల్లింపు విషయంలో కలుగుతున్న సాంకేతిక ఇబ్బందులపై కేసీఆర్, టిబిజికెఎస్, సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటని, ఎన్నికల ఖర్చులకు బిఆర్ఎస్ ప్రభుత్వానికి కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టారనే అనుమానాలు వ్యక్తంవుతున్నాయన్నారు. వాటా సొమ్ము కార్మికుల కష్టించి సాధించిపెట్టిందని అది ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించేదికాదని ఎన్నికల సంఘానికి తెలియదా అని ప్రశ్నించారు. పర్సంటేజీ ప్రకటించినంత మాత్రాన అది ప్రభుత్వ సొమ్ము కాదని, ప్రభుత్వ సంక్షేమ పథకం కాదని ఎన్నికల కోడు ఎలాంటి అడ్డు కాబోదన్నారు. ప్రభుత్వ ద్వారా చెల్లిస్తున్న ఆసరా పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాల చెల్లింపుకు ఎన్నికల కోడ్ అడ్డురావడం కాదా అని ప్రశ్నించారు. లాబాల వాటా, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోలన చేపడుతున్నామని, 21న ఒక్క రోజు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చామని, సంఘాలకతీతంగా కార్మికులు ఆందోళనా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో యూనియన్ కేంద్ర కమిటి నాయకులు జి.వీరస్వామి, వంగా వెంకట్, కిష్టొఫర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు